# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 63 | పేజీలు: 4 | వెల: 4/- | బుధవారం ● 25, సెప్టెంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి




## రాజ్యసభకు ఆర్.కృష్ణయ్య రాజీనామా

### వైసిపికి మరో బిగ్ షాక్

హైదరాబాద్,సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం): వైసీపీకి మరో బిగ్ షాక్ తగిలింది. రాజ్యసభ సభ్యత్వానికి వైసీపీ ఎంపీ

మిగతా.. 2లో

### తప్పు చేస్తే.. సీఎం రేవంత్ రెడ్డిది కూడా

# కూల్చేస్తాం..



### హైడ్రా కమిషనర్ సంచలన కామెంట్స్

హైదరాబాద్, సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం): హైడ్రా ప్రస్తుతం నగరంలో అక్రమ నిర్మాణాలపై ఏ స్థాయిలో కొరడా ఝుళిపిస్తుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా నగరంలోని చెరువులు, నాలాలు, బఫర్ జోన్‌లో ఉన్న అక్రమ స్థలాలను కబ్జాలు చేసి నిర్మించిన భవనాలను హైడ్రా నిర్ధాక్షిణ్యంగా కూల్చేస్తుంది.

ఇక ఈ విషయంలో సామాన్యులు, ధనికులు అనే తేడా లేకుండా రూల్స్‌కు భిన్నంగా ఉన్న అక్రమ నిర్మాణాలను గుర్తించి తమ తన బుల్డోజర్లతో విరుచుకుపడుతుంది. అయితే ఈ చర్యలపై ఇప్పటికే నగర వ్యాప్తంగా పలు విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే హైడ్రా కావలనే ఈ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని కొందరంటే హైడ్రా దూసుకుపోతూ తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

కానీ, కొన్ని చోట్ల హైడ్రా రాజకీయ నేతలు అక్రమించే నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదని, హైడ్రా ఉక్కుపాదం పేదవారు, మధ్యతరగతి కుటుంబలపైనే అని తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. అంతేకాకుండా ప్రభుత్వంలో ఉన్నవారికి



చెందిన భవనాలను కూలుస్తారా వారు అక్రమించిన ఇళ్ల స్థలాలపై చర్యలు తీసుకుంటరా అనే ప్రశ్నలు తలెత్తున్నాయి. ఇక ఇదే విషయంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఎదురవ్వగా ఆయన సంచలన కామెంట్స్ చేశారు. ఆ వివరాల్లోకి వెళ్తే..

తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఇటీవల కాలంలో గతం కంటే హైడ్రా కూల్చివేతలు జోరుగా కొనసాగుతున్నాయి. అయితే ఈ హైడ్రా కూల్చివేతలు సామన్యులకేనా ప్రభుత్వ అధికారంలో ఉన్న వారు అక్రమించే స్థలాలను ఎందుకు గుర్తించడం లేదు? వాటిని ఎందుకు కూల్చడం లేదు? ఇది ఎంత వరకు కారెక్ట్ దీనిపై మీ స్పందన ఏమిటంటూ ప్రశ్నించారు. దీనిపై స్పందించిన కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. నగరంలో హైడ్రా కూల్చివేతలు అనేవి కొనసాగుతునే ఉంటాయి. హైడ్రా ఎప్పుడు నిబంధనాలకు లోబడే హైడ్రా ఎల్లావేళాలా పని చేస్తుంది. కనుక అక్రమాలకు పాల్పడిన వారేవ్వరైనా సరే మేము విడిచిపెట్టాం.

అందుకు మాకు ప్రభుత్వం ఫుల్ ఫ్రీడమ్, రైట్స్ అనేవి ఇచ్చింది. కనుక తప్పు చేసింది ఎవరైనా సరే అది పెద్ద చిన్న అనేది చూడాం. అది సీఎం రేవంత్ రెడ్డి అయినా సరే.. వారి అక్రమ నిర్మాణాలు ఉన్నా తక్షణమే కూల్చివేస్తాం. అందుకు మాకు ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుంది. కనుకు ఈ విషయంలో హైడ్రా ఎవరిపై కక్షచర్యలకు పాల్పడటం లేదు. ఇందులో ఎలాంటి రాజకీయ బేధాలు చూపడం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం హైడ్రా కమిషనర్ చేసిన సంచలన కామెంట్స్ అనేవి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మరి, తప్పు చేస్తే సీఎం రేవంత్ రెడ్డిది అయిన కూల్చేస్తాం అంటూ కమిషనర్ రంగనాథ్ అన్నారు.

### రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలతో కేటీఆర్ కీలక సమావేశం..

### రాజేంద్రనగర్ బరిలో కార్తీక్ రెడ్డి..?



## కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ సంచలన నిర్ణయం..

రాజేంద్రనగర్,సెప్టెంబర్24 (నమస్తే ఉదయం): కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఎమ్మెల్యేలు పార్టీ వీడిన నియోజక వర్గాలపై బీఆర్ఎస్ ఫోకస్ చేసింది.కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్ లో చేరిన పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గట్టి షాక్ తగలనుంది. శేరిలింగంపల్లి,రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలకు కేటీఆర్ కీలక పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో శేరిలింగంపల్లి నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. అరికెపూడి గాంధీ,టి.ప్రకాష్ గౌడ్ పార్టీ మారిన నేపథ్యంలో శేరిలింగంపల్లి,రాజేంద్రనగర్ నియోజక వర్గాలపై బీఆర్ఎస్ ఫోకస్ చేసింది. ఇందులో భాగంగానే..తెలంగాణ భవన్‌లో శేరిలింగంపల్లి నేతలతో కేటీఆర్ సమావేశం అయ్యారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలోపేతంపై దిశానిర్దేశం కేటీఆర్ చేశారు.కేటీఆర్. ఎమ్మెల్యేలు పార్టీ వీడిన నియోజకవర్గాల్లో క్యాడర్‌ను కాపాడుకునే పనిలో బీఆర్ఎస్ పడింది.కొత్త నాయకత్వాన్ని తయారుచేయటంపై బీఆర్ఎస్ ఫోకస్ చేసింది.ఈ నేపథ్యంలో వరుస సమావేశాలు నిర్వహిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. త్వరలోనే రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం చేయడానికి పలు నిర్ణయాలు తీసుకున్న తీసుకోనినట్లు కేటీఆర్ వెల్లడించారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన పదిమంది ఎమ్మెల్యేలకు భయంచుట్టుకుంది.

## హైడ్రా కూల్చివేతల్లో సామాన్యులే సమిధలు

- సిఎం సోదరుడికి మాత్రం మినహాయింపులు
- కోర్టు నుంచి స్టే తెచ్చుకునేలా వెసులుబాటు
- ఇంటింటికి వెళ్ళి కండువాలు కప్పి చేర్చుకోలేదా
- ఎమ్మెల్యే గాంధీని మావాడు అంటూ ఇంకా బుకాయింపులా
- పార్టీ సమావేశంలో మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

హైదరాబాద్,సెప్టెంబర్ 24 (నమస్తే ఉదయం): హైడ్రా అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి టార్గెట్‌గా చేసుకుని కేటీఆర్ కామెంట్స్ చేశారు. వారికి కోర్టుకు వెళ్లేలాగా పరిస్థితి కల్పించి సామాన్యుల ఇళ్లు మాత్రం కూల్చేస్తున్నారని మండిపడ్డారు. ఎల్‌కేజీ చదివే



వేదశ్రీకి తన పుస్తకాలు తీసుకునే సమయం కూడా ఇవ్వలేదు.. 50 ఏళ్ళ కస్తూరి బాయి తన జీవనాధారమైన చెప్పుల దుకాణం కోల్పోయింది.. 72 గంటల క్రితం కొన్న ఇల్లు నేల మట్టమైంది.. వారం ముందు గృహప్రవేశం చేసుకున్న ఇల్లు, అన్ని కాగితాలు ఉన్నా .. పేక మేడలా కూల్చివేయబడింది.. తిరుపతి రెడ్డి గారు.. క్షణం కూడా సమయం ఇచ్చే ప్రసక్తే లేదన్న హైడ్రా.. మీ విషయంలో నోరు మెదపలేదు.. వాల్టా అనుకుంటా.. ఏకంగా మీకు 30 రోజుల టైం ఇచ్చింది.. కోర్టులో స్టే సంపాదించుకున్నారు.. ప్రస్తుతం జరుగుతున్న

మిగతా.. 2లో





## మూసీ నిర్వాసితులకు డబుల్ ఇళ్లు

- జీవో విడుదల చేసిన ప్రభుత్వం
- నిర్మాణాలకు నష్టపరిహారం చెల్లింపు
- అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం): హైదరాబాద్ మూసీ అభివృద్ధి ప్రాజెక్టులో నిర్వాసితులకు 16,002 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూసీలో 10,200 మంది నిర్వాసితులు కానున్నట్లు ఇప్పటికే అధికారులు గుర్తించారు. బుధవారం ఇంటింటికి వెళ్లి ఇళ్ల కేటాయింపు వివరాలను నిర్వాసితులకు తెలియజేయనున్నారు. మరోవైపు రివర్ బెడ్ ఆక్రమణలో ఉన్న 1,600 ఇళ్లను అధికారులు తొలగించనున్నారు. మూసీ బఫర్ జోన్‌లో నివసించే వ్యక్తులు, నిర్మాణాలకు పరిహారం చెల్లించనున్నారు. ఈ క్రమంలో చెరువులు, నాలాల ఆక్రమణల తొలగింపుపై సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, మెట్రో రైలుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ఆక్రమిత చెరువులు, నాలాలతోపాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసించే పేదల వివరాలు సేకరించాలని, వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు లేదా ప్రత్యామ్నాయం చూపించాలని ఆదేశించారు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలకు గురి కాకుండా పర్యవేక్షించేందుకు చెరువుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మూసీ ఒడ్డున కూల్చివేతలకు ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ షురూ చేసింది. యాక్షన్ ప్లాన్ పై సమీక్షలో ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ అమ్రపాలి పలువురు అధికారులు భేటీ అయ్యారు. మూసీపై 13వేల అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. మూసీ నివాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. మూసీని ఆక్రమించి ఉన్న నిర్మాణాల తొలగింపు బాధ్యత హైడ్రాకు అప్పగించింది. ఈ క్రమంలో.. కూల్చివేతల సందర్భంగా నివాసితులు నుంచి వ్యతిరేకత రాకుండా ముందస్తు కార్యాచరణ చేపట్టింది అధికార యంత్రాంగం. ప్రభుత్వం పూర్తి స్థాయి భరోసా కల్పించిన తర్వాత.. హైడ్రా బుల్డోజర్లు రంగంలోకి దిగనున్నాయి. కాగా.. నగరంలో అక్రమ కట్టడాల కూల్చివేతలే లక్ష్యంగా హైడ్రా దూసుకెళ్తోంది. ఇప్పటికే పలుచోట్ల అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది.



## ఫోన్ ట్యాపింగ్ కేసులో స్పెషల్ టీమ్‌తో విచారణ

- ప్రభాకర్ రావు,శ్రవణ్ రావుకు రెడ్ కార్నర్ నోటీసులు
- డిజె సౌండ్లతో నగరంలో తీవ్ర శబ్దకాలుష్యం
- మావోల ప్రభావం అంతంతమాత్రమేనన్న డిజిపి

హైదరాబాద్,సెప్టెంబర్ 24 (నమస్తే ఉదయం): ఫోన్ ట్యాపింగ్ కేసులో స్పెషల్ టీమ్‌తో విచారణ చేస్తున్నామని,కోర్టు పరిధిలో ఉన్నందున ఈ విషయంపై తాను కామెంట్ చేయలేనని డీజీపీ జితేందర్ అన్నారు. ట్యాపింగ్ కేసుపై మంగళవారం జితేందర్ మీడియాతో మాట్లాడారు. ట్యాపింగ్ కేసు కోర్టు పరిధిలో ఉన్నందున నేను కామెంట్ చేయలేను.

మిగతా.. 2లో



## వికారాబాద్‌లో రోడ్లకు మోక్షం కల్పించండి

- కేంద్రమంత్రికి స్పీకర్ గడ్డం ప్రసాద్ వినతి

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం): కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కలిశారు. ఆయన అధికార నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా.. వికారాబాద్ నియోజకవర్గంలోని అత్యంత ముఖ్యమైన మూడు రాష్ట్ర రోడ్లను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయాలని స్పీకర్ ప్రసాద్ కుమార్ కోరారు. అదే విధంగా.. నియోజకవర్గంలోని 7 రోడ్లకు సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ఫండ్స్ స్కీమ్ పరిధిలో నిధులను మంజూరు చేసి నిధులను విడుదల చేయాలని స్పీకర్ కోరారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసిన వారిలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ఉన్నారు.

## రైతు రుణామఫీపై బిజెపి పోరు

- 30న ఇందిరాపార్క్ వద్ద ఒకరోజు దీక్ష

హైదరాబాద్,సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం): కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ బీజేపీ డిమాండ్ చేసింది. ఈ క్రమంలో.. తెలంగాణ బీజేపీ కీలక నిర్ణయం నిర్ణయం తీసుకుంది. ఈ నెల 30న రైతు హామీల సాధన కోసం దీక్ష చేపట్టాలని నిర్ణయించింది. ఈ దీక్షలో బీజేపీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు పాల్గొననున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి తొమ్మిదిన్నర నెలలవుతున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని బీజేపీ మండిపడుతోంది. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకూ దాని ఊసే ఎత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని తెలంగాణ బీజేపీ డిమాండ్ చేస్తోంది. కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీజేపీ నేతలు అంటున్నారు. రైతు డిమాండ్ల సాధన కోసం ఈ నెల 30న ఇందిరాపార్కు దగ్గర 24 గంటల దీక్ష బీజేపీ చేపట్టనుంది. ఈ దీక్ష అక్టోబర్ 1న ముగియనుంది. ఈ మేరకు బిజిఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు.



## ములుగు మున్సిపల్ బిల్లును ఆమోదించండి

- గవర్నర్‌ను కలిసి విన్నవించిన మంత్రి సీతక్క

హైదరాబాద్,సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం): ములుగు మున్సిపాలిటీ బిల్లును తక్షణం ఆమోదించాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రి సీతక్క కోరారు. గత ప్రభుత్వ హయాంలోనే దీనిని మున్సిపాలిటీగా చేశారని గుర్తు చేశారు. ఈ మేరకు మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో మంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ములుగు గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా

మిగతా.. 2లో

## భారత్‌కు బాగా దగ్గరైన ప్రధాని మోడీ

- అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి కీలక వ్యాఖ్యలు

న్యూయార్క్,సెప్టెంబర్24(నమస్తే ఉదయం): భారత ప్రధాని అమెరికా పర్యటన సందర్భంగా అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశ చరిత్రలో అమెరికాకు బాగా దగ్గరైన ప్రధాని మోదీ అని, యూఎస్ చరిత్రలో భారత్‌కు బాగా దగ్గరైన అధ్యక్షుడు బైడెన్ అని ఆయన కొనియాడారు. ఇరు దేశాల ప్రజలకు ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న



వీరిరువురి మధ్య చాలా స్నేహపూరిత సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య పెరుగుతున్న సాన్నిహిత్యానికి, సంబంధాలకు వీరి మధ్య ఉన్న స్నేహమే కారణమని పొగిడారు. భారత్ అమెరికా మధ్య పెరుగుతున్న స్నేహపూర్వక సంబంధాలు రెండు దేశాల్లో వ్యూహాత్మక, ఆర్థిక, సాయుధ, సాంస్కృతిక సహకారంలో వృద్ధికి సహకరిస్తాయని గార్సెట్టి అన్నారు. భారత్, అమెరికా,

మిగతా.. 2లో




# పారిశుద్ధ కార్మికులు ప్రజలకు సేవలు అందించడంతోపాటు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి

**- శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య**

**శంషాబాద్, సెప్టెంబర్ 24( నమస్తే ఉదయం):**
ప్రతిరోజు ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడే విధంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టే సిబ్బంది తమ ఆరోగ్యానికి కూడా జాగ్రత్తగా చూసుకోవాలని శంషాబాద్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య సూచించారు. స్వచ్ఛ నమస్కారం స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రమంలో భాగంగా మంగళవారం సఫాయిమిత్ర సురక్షిత్ కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తూ తమ ఆరోగ్యాన్ని కూడా అంతే జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉన్నది అని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది ఉచిత వైద్య ఆరోగ్య శిభిరంలొ శంషాబాద్ వైద్యాధికారి డాక్టర్ దివ్య వైద్య సిబ్బందితో కలిసి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. వైద్య శిబిరం అనంతరం సబ్బులు, నూనె, బెల్లం అందజేశారు . కార్యక్రమం లో శంషాబాద్ అనిల్ కుమార్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డు కల్తీకి కారణమైన వారిపై
# కఠిన చర్యలు తీసుకోవాలి

**హిందువుల మనోభావాలను దెబ్బ తీస్తే చూస్తూ ఊరుకోం**

**- కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్**

**శంషాబాద్, సెప్టెంబర్ 24( నమస్తే ఉదయం):**



హిందువుల ఆరాధ్య దైవము కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పవిత్రమైన ప్రసాదాన్ని కల్తీ చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని శంషాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. కొంతమంది బడా నాయకులు ధన దాహంతో పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో తిష్ట వేసి అనేక రకాల అవకతవకలకు పాల్పడుతూ చివరకు దేవుడి స్వరూపమైన లడ్డును కూడా కల్తీ చేయడం క్షమించరాని నేరం అని అన్నారు. తిరుపతి లడ్డు అంటే ప్రతి ఒక్కరు కళ్ళకు అద్దుకొని పవిత్రంగా భావించి తింటారని అలాంటి లడ్డూను చెప్పలేని విధంగా కల్తీ చేసిన కల్తీ గాళ్లను నడిరోడ్డుపై ఉరితీయాలని వెంకటేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. టీటీడీలో పనిచేస్తున్న అన్య మతస్తులను తొలగించాలని సూచించారు. కలియుగ దైవం పై విశ్వాసం లేని వ్యక్తులను బోర్డులో ఎట్టి పరిస్థితిలో నియమించరాదని ఆయన సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది హిందువుల విశ్వాసాలతో ఆడుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. లడ్డు కల్తీ కి కారణమైన వారిని గుర్తించి కూడా ఇలాంటి దుస్సాహానికి ఒడికట్టకుండా కఠినాతి కఠినంగా శిక్షించాలని మేకల వెంకటేష్ ముదిరాజ్ కోరారు.

# తిరుపతి పాలకవర్గంలో ఇతర మత ఉద్యోగులను వెంటనే తొలగించాలి

**కూకట్‌పల్లి బిజెపి ఇన్చార్జ్ మాధవరం కాంతారావు**

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 24 (నమస్తే ఉదయం):**
తిరుపతి దేవస్థానంలో లడ్డు ప్రసాదంలో జరిగిన అపచారం ఖండిస్తూ " సనాతన ధర్మ పరిరక్షణ సమితి కెపిహెచ్బి కాలని మెయిన్ రోడ్ గాంధీ విగ్రహం వద్ద మంగళవారం ఉదయం 10 నుండి 12 వరకు తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో




ముందుగా శ్రీ వెంకటేశ్వరస్వామి పటానికి ఆవు పాలతో శుభ్రం చేసి, కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేసి, గోవింద గోవింద అంటూ భక్తితో ప్రదక్షిణలు చేశారు. హిందువుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కూకట్ పల్లి బిజెపి ఇన్చార్జ్ కాంతారావు హాజరై మాట్లాడుతూ ఇతర మతస్తులు ప్రమేయం వల్లనే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయ న్నారు. హిందువులలో ఐక్యత ఉందని చెప్పడానికే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని చెప్పారు. తిరుపతి పాలక వర్గం లోని ఇతర మత ఉద్యోగుల ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. కల్తీకి పాల్పడిన వారికి కఠిన శిక్ష విధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ పరిరక్షణ సమితి కూకట్ పల్లి కన్వీనర్ మధు గౌడ్, శివ రామ కృష్ణ, గణపతి, వేణు గోపాల్, రవి, లక్ష్మీ, స్థానిక బిజెపి యువ నాయకుడు వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు మున్సిపల్ బిల్లును ఆమోదించండి

(మొదటి పేజీ తరువాయి)
మారుస్తూ 2022లో అసెంబ్లీ పాస్ చేసిన బిల్లుకు ఆమోద ముద్ర వేయాలని గవర్నర్‌కు సీతక్క వినతి పత్రం సమర్పించారు. సాంకేతికపరమైన చిక్కులతో ములుగు మున్సిపాలిటీ బిల్లు ఇంతకాలం పెండింగ్‌లోనే ఉండిపోయిన విషయం తెలిసిందే. గత ప్రభుత్వ తప్పిదాలతో మున్సిపాలిటీకి ములుగు నోచుకోని పరిస్థితి. తెలంగాణ మున్సిపల్ చట్ట సవరణ బిల్లులోనే ములుగు మున్సిపాలిటీ అంశాన్ని గత ప్రభుత్వం చేర్చింది. అదే బిల్లులో జీహెచ్ఎంసీ చట్టానికి సవరణలు ప్రతిపాదించింది గత సర్కార్. దీంతో ములుగు మున్సిపాలిటీ బిల్లు గందరగోళంగా మారిపోయింది. సభ్యుల గందరగోళం నడుమ 2022లో బిల్లును అప్పటి ప్రభుత్వం పాస్ చేసింది. అయితే న్యాయపరమైన, సాంకేతికపరమైన అంశాల నేపథ్యంలో బిల్లును గత గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్ రాష్ట్రపతి ఆమోదానికి పంపించారు. దీంతో ములుగు మున్సిపాలిటీ బిల్లు పెండింగ్‌లోనే ఉండిపోయింది. ఈ క్రమంలో బిల్లు వివరాలు గవర్నర్‌కు అందజేసిన మంత్రి సీతక్క.. ములుగుకు మున్సిపాలిటీ హోదా కల్పించే బిల్లుకు ఆమోద ముద్ర వేయాలని విజ్ఞప్తి చేశారు.

## మార్కండేయ నగర్‌కు వస్తా...
# అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హామీ

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం):**
మార్కండేయ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను అధికారులతో కలిసి పరిశీలించి అభివృద్ధికి కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయిస్తానని రాజేంద్రనగర్ శాసన సభ్యులు టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. ప్రజా పాలన లో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని ఆయన గుర్తు చేశారు. మంగళవారం మార్కండేయ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బస్తివాసులు ఎమ్మెల్యేను కలసి తమ కాలనీలో నెలకొన్న సమస్యలను వివరించారు. దాంతో స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో కలిసి మార్కండేయ నగర్ లో పర్యటించి ఆయా సమస్యలు గుర్తించి ప్రణాళికలు రూపొందించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనుల కోసం కావాల్సిన నిధులను మంజూరు చేయించి, ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఏరువ సత్యనారాయణ, కోట జగదీష్, పగిడిమర్రి సూర్యనారాయణ, ప్రస్తుత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీడేం రమేష్, కోట శ్యామ్ కుమార్, స్థానిక పెద్దలు భూసం కాళిదాస్, శిరందాసు నరేందర్, శ్రీనివాస్ రెడ్డి, మంగలి చంద్రయ్య, అంజయ్య, యూత్ అధ్యక్షుడు కోట పవన్ కుమార్, ప్రతినిధులు ఉడుత సురేష్, బాత్కు విజయకుమార్, శిరందాసు ప్రభాకర్, గంజి ధనంజయ్ తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసిన మార్కండేయ నగర్ బస్తి నాయకులు

# పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి

**కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను కలిసి సమస్యలు, అభివృద్ధిపై సమీక్షించిన బండి రమేష్**

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 24 (నమస్తే ఉదయం):**
కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మంగళవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని మూసాపేట లోని ఆయన కార్యాలయంలో స్థానిక నాయకులతోపాటు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమేష్ మున్సిపాలిటీలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను జనరల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపల్ పరిధిలో గతంలో అనుమతులు పొంది కొనసాగుతున్న పనుల తోపాటు కొత్తగా చేయాల్సిన పనులపైనా వాటి కోసం నిధుల విడుదల పైనా ఇరువురు చర్చించారు. కొనసాగుతున్న పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందులో బాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ భేటీపై రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో చేయాల్సిన పనులు కొన్ని ఉన్నాయని వాటిని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# హైడ్రా కూల్చివేతల్లో సామాన్యులే సమిధలు

(మొదటి పేజీ తరువాయి)
కూల్చివేతల రావణకాష్టంలో మట్టి కూడా అంటనిది బహుశా మీకు మాత్రమేనా.. బుల్‌డోజర్ల కింద నలిగిపోతున్న సామాన్యులకు ఆ కిటుకేదో చెప్పండని అంటూ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. అలాగే రాష్ట్ర శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటింటికి వెళ్లి కాళ్లు మొక్కి కండువాలు కప్పిన సన్నాసి వెధవ ఎవడు..? అని శ్రీధర్ బాబును కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. చెరువు నిండితే కప్పలన్నీ వస్తాయని సామెత ఉండేది.. మనం ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాం.. అధికారంలో లేం.. మీ ఎమ్మెల్యే జంపు కొట్టిండు. కానీ ఇవాళ 150 మందితో సమావేశం అనుకుంటే.. వెయ్యి మందికిపైగా వచ్చారంటే శేరిలింగంపల్లి పోరాట స్ఫూర్తికి వందనం చేస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు.

త్వరలోనే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉప ఎన్నిక వస్తుంది. బరాబర్ మళ్లీ ప్రజలు బుద్ధి చెబుతారు. అరికెపూడి గాంధీకి పార్టీ ఏం అన్యాయం చేసింది. ఎందుకు పోయావంటే సమాధానం లేదు.

మంత్రి శ్రీధర్ బాబు అతి తెలివిగా మాట్లాడుతుండు. ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్లాడుకొని మమ్మల్ని అంటున్నరని అంటుండు. నేను ఒక్కటే అడుగుతున్నా శ్రీధర్ బాబును.. అతి తెలివి ప్రదర్శిస్తున్న మంత్రి గారూ.. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే మావోడు కాదు.. మీ వోడు అంటున్నవ్.. కొద్దిసేపు నీవు అంటున్నది నిజమే అనుకుందాం.. మరి ఆయనకు కండువా కప్పిన సన్నాసి వెధవ ఎవరు..? బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరి, సీనియర్ నేత కే కేశవరావు ఇంటికి వెళ్లి కాళ్లు మొక్కి కండువాలు కప్పిన దౌర్భాగ్యుడు, సన్నాసి వెధవ ఎవడు..? చెప్పు శ్రీధర్ బాబు దమ్ముంటే. చెప్పుకునేందుకు కొంత సిగ్గుమానం ఉండాలి అని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో స్పెషల్ టీమ్‌తో విచారణ

(మొదటి పేజీ తరువాయి)
ప్రభాకర్ రావు,శ్రవణ్ రావుకు రెడ్ కార్నర్ నోటీసు ఇవ్వడానికి కొంత సమయం పట్టింది.రెడ్ కార్నర్ నోటీసుల కోసం ఇంటర్ పోల్‌కి లేఖ రాశాం.సీబీఐకి రాగానే రెడ్ కార్నర్ నోటీస్ జారీ అవుతుందని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసును స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) దర్యాప్తు చేస్తోందని తెలిపారు. హైదరాబాద్ సీపీ, వెస్ట్ జోన్ డీసీపీ విచారణ చేస్తున్నారన్నారు. ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులను విదేశాల నుండి ఇండియా తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు రావులకు రెడ్ కార్నర్ నోటీసు ఇష్యూ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. రెడ్ కార్నర్ నోటీస్ ప్రస్తుతం సీబీఐ వద్ద ప్రాసెసింగ్‌లో ఉందన్నారు. రెడ్ కార్నర్ నోటీస్ అనేది చాలా పెద్ద ప్రొసీజర్ అని, ఇంటర్నేషనల్ ఏజెన్సీలతో కలిసి పనిచేయాల్సి ఉంటుందన్న డీజీపీ.. నిందితులకు రెడ్ కార్నర్ నోటీస్ ఇష్యూ చేసేందుకు ఇంకా కొంత సమయం పడుతోందని తెలిపారు. కాగా, గత బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్ష నేతలు, వ్యాపారస్తులు, బిల్డర్లు, సెలబ్రెటీల ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్న ఆరోపణలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోన్న విషయం తెలిసిందే. రాష్ట్ర రాజకీయాలను కుదిపేసిన ఈ కేసును సిట్ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో కీలక నిందితులను ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారు.నగరంలో ఇటీవల గణెళిష్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబి ఉత్సవాలు విజయవంతంగా పూర్తిచేశామని డీజీపీ జితేందర్ తెలిపారు. పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు, శుభాకాంక్షలు చెప్పారు. నిమజ్జనం కోసం అన్ని శాఖలు సమ న్వయంతో కలిసి పనిచేశాయన్నారు.ట్రైనీ ఎస్సైలు, కానిస్టేబుళ్లు 12వేల మంది సిబ్బంది పాల్గొన్నారని చెప్పారు. గణెళిష్ ఉత్స వాల్లో డీజేల ఏర్పాటు, శబ్ద కాలుష్యం కొంత నగర వాసులను ఇబ్బంది పెట్టిందన్నారు. డీజేల విషయంలో త్వరలో మార్గదర్శ కాలు విడుదలచేస్తామని చెప్పారు. వినికిడి సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నందున జాగ్రత్త వహించాలని డీజీపీ సూచించారు. ఇక, తెలంగాణ చుట్టుపక్క రాష్ట్రాల్లో మావోయిస్టు ప్రాబల్యం ఉందని నక్సల్స్ కట్టడికి పూర్తి ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు.

# భారత్‌కు బాగా దగ్గరైన ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)
ఆస్ట్రేలియా, జపాన్‌లు సభ్యదేశాలుగా ఉన్న క్వాడ్ శిఖరాగ్ర సదస్సును ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సహకారానికి శక్తివంతమైన వేదికగా పేర్కొన్నారు.క్వాడ్ సదస్సు సభ్యదేశాల మధ్య ఒక విజన్, అభివృద్ధి, సహకారం, సమస్యల పరిష్కారం గురించి చర్చించే వేదిక. ఇండో-పసిఫిక్ సమస్యలకు పరిష్కారాలను రూపొందించడానికి మేము చురుగ్గా పని చేస్తున్నాం అని గార్సెట్టి పేర్కొన్నారు.

ఇటీవల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నివాసంలో క్వాడ్ సదస్సు నిర్వహించారు. ఇందులోభాగంగా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భాగస్వామ్య ఆందోళనలు, వ్యూహాలు, కూటమిలో భాగస్వాముల మధ్య సహకారం, భవిష్యత్తులో వేయాల్సిన అడుగులపై సదస్సులో నేతలు సమగ్రంగా చర్చించారు. సముద్రయాన భద్రత, లాజిస్టిక్స్ వ్యవస్థ, మానవతా సాయాన్ని బలోపేతం చేయడం, విపత్తుల సమయంలో పునరావాస చర్యల్లో సహకరించుకోవడంపైనా చర్చించుకున్నారు. సదస్సు సందర్భంగా 'విల్మింగ్టన్ డిక్లరేషన్' పేరుతో సభ్యదేశాల నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. నాలుగు దేశాల కూటమి బలం మునుపటి కంటే పెరిగిందని క్వాడ్ పేర్కొంది. మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన, ప్రజాస్వామ్య విలువలు, సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతలకు కట్టుబడి ఉంటామని, ఐరాస సహా ఎలాంటి ప్రపంచ వేదికల ద్వారా బలప్రయోగానికి పాల్పడబోమని పేర్కొంది. ప్రధాని మోదీ విడివిడిగా జపాన్ ప్రధాని ఫుమియొ కిషిద, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌లతో సమావేశమయ్యారు. మౌలిక సదుపాయాలు, సెమీకండక్టర్లు, రక్షణ రంగాల్లో పరస్పర సహకారం గురించి చర్చించారు. భారత్-జపాన్‌ల సంబంధాలు ప్రపంచ శ్రేయస్సుకు తోడ్పడతాయని అన్నారు. అనంతరం ఆయన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ద్వైపాక్షిక భేటీలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు భారత్ మద్దతును మోదీ పునరుద్ఘాటించారు.

## రాజ్యసభకు ఆర్.కృష్ణయ్య
# రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)
ఆర్.కృష్ణయ్య రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను సోమవారం రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు అందజేయగా.. రాజీనామాను ఆమోదిస్తున్నట్లు రాజ్యసభ ఛైర్మన్ మంగళవారం ప్రకటించారు. ఆర్ కృష్ణయ్య స్థానం ఖాళీ అయిందంటూ రాజ్యసభ సెక్రటరీ బులిటెన్ విడుదల చేశారు. పదవీకాలం ఇంకా నాలుగేళ్లు ఉండగానే ఆర్.కృష్ణయ్య రాజీనామా చేయడం గమనార్హం. ఇటీవలే వైసీపీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణలు తమ రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. రాజ్యసభలో గతంలో 11మంది వైసీపీ తరఫున ఎంపీలు ఉండగా.. మొత్తం ముగ్గురు రాజీనామాలు చేశారు.ముగ్గురు రాజీనామా చేయడంతో వైసీపీ రాజ్యసభ ఎంపీల సంఖ్య 8కి పడిపోయింది.



మంత్రుల రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలిస్తున్న స్థానిక నాయకులు

## నేడు గట్టు ఎత్తిపోతల పథకంను పరిశీలించనున్న మంత్రులు

### మంత్రుల పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన నాయకులు, అధికారులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం):** గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండలంలో నిర్మిస్తున్న సోమానాద్రి గట్టు ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులను బుధవారం రాష్ట్ర పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నీటిపారుదల శాఖ అధికారులు, ఉన్నతాధికారులు పరిశీలించనున్నారు. జడ్చర్లలో ఉదండపురం రిజర్వాయర్ పరిశీలన అనంతరం హెలికాప్టర్ ద్వారా నేరుగా గద్వాల జిల్లాకు రానున్న నేపథ్యంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశానుసారం మంగళవారం మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్ గౌడ, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణనాయుడు, నాయకులు ఉరుకుంద ఆర్.అండ్ బి అధికారులతో కలిసి సోమనాద్రి గట్టు ఎత్తిపోతల పథకం వద్ద హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘన ఎన్.ఎస్.ఎస్ డే వేడుకలు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం లోని వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం విభాగం 'ఎన్.ఎస్.ఎస్ డే' ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో




ర్యాలీ నిర్వహిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు

భాగంగా వాలంటీర్లు "స్వచ్ఛత హి సేవ"లో భాగంగా ప్లాస్టిక్ ని వినియోగించవద్దని, చెత్త–చెదారం , వ్యర్థపదార్థాలను తొలగించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జెల్లా సత్యనారాయణ వాలంటీర్లను ఉద్దేశించి ఇంత వరకు వారు చేసిన సేవా కార్యక్రమాల పట్ల అభినందించి, ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టి దేశ సేవలో భాగమవ్వాలన్నారు. అనంతరం వాలంటీర్లు ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాలను గురించి ఫ్లాష్ మాబ్ , లఘునాటిక రూపంలో కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి. నరేందర్ రెడ్డి, ఎ.ఇ.ఎల్.పి డైరెక్టర్స్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### - గద్వాల పట్టణ నూతన ఎస్సై కళ్యాణ్

### నూతన ఎస్ఐ కళ్యాణ్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం):** గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ కళ్యాణ్ కుమార్‌ను మంగళవారం కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ కళ్యాణ్




గద్వాల పట్టణ నూతన ఎస్సై కళ్యాణ్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మాట్లాడుతూ... శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తానని హెచ్చరించారు. గతంలో మల్దకల్ ఎస్ఐ గా పనిచేసి ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. గద్వాల ప్రజలకు అదే తరహాలో సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. నూతన ఎస్సై కళ్యాణ్ ను సన్మానించిన వారిలో నాయకులు నెమలి కంటి రామాంజనేయులు, వంట భాస్కర్, లక్ష్మన్న, శ్రీనివాసులు, తెలుగు దౌలన్న,తెలుగు పేట గోవిందు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షులుగా బండ్ల దేవేందర్ రెడ్డి

### ప్రధాన కార్యదర్శిగా పటేల్ శశిధర్ రెడ్డి





**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం):** జిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం ఎన్నికలను సభ్యులు నిర్వహించారు. ఈ ఎన్నికలకు ఎలక్షన్ అధికారి జీ.వీరన్న వ్యవహరించారు. మంగళవారం గద్వాల్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ ఎలక్షన్లలో జిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం అధ్యక్షునిగా వృక్షశాస్త్ర అధ్యాపకులు బండ్ల దేవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు పటేల్ శశిధర్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా కే .సృజన, మహిళా కార్యదర్శిగా కే పద్మ, సభ్యులను ఎన్నుకున్నారు.

## మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని ఏడు కాలనీల డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

### వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



గ్రేటర్ కమిషనర్ ఆమ్రపాలికి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం):** మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని ఏడు కాలనీల డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి మంగళవారం గ్రేటర్ కమిషనర్ ఆమ్రపాలిని కలిసి వినతిపత్రం ఏడు కాలనీలలో భూగర్భ డ్రైనేజీకి సంబంధించిన ఔట్లెట్ లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు రాతున్నారు అని, డ్రైనేజీ రోడ్డుపై పొంగి రోడ్డుతోందని వివరించారు. ఈ కాలనీలలో పెద్దపెద్ద బహుళ అంతస్తులను సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయకుండానే అనుమతులివ్వడం, పాత డ్రైనేజీ వ్యవస్థలోనే కలపడం ద్వారా చాలా ప్రాంతాల్లో డ్రైనేజీ మురుగు నీరు రోడ్లపైకి ప్రహహిస్తుందన్నారు.

తుర్కపల్లి ప్రాంతంలోని మడుకట్ల బస్తీ, శ్రీదామ్ ఎంక్లేవ్ ప్రాంతాలకు హకీంపేట ఎయిర్ ఫోర్స్ లోపలి నుండి వర్షపు నీటి ప్రవాహం చేరడంతో వర్షాకాలంలో రోడ్లు నదులను తలపిస్తున్నాయి, ఇటీవలి ఎయిర్ ఫోర్స్ స్టేషన్ హకీంపేట్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వర్మ ని ఈ సమస్యపై కలవడం జరిగిందని, వారు సానుకూలంగా స్పందిస్తూ అవసరమైన చోట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని పైప్ లైన్ ద్వారా నీటిని బయటకు పంపుతామని చెప్పారని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తెలిపారు. జిహెచ్‌ఎంసి సపోర్ట్ చేసి నాలా నిర్మిస్తే సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని గ్రేటర్ కమిషనర్ ఆమ్రపాలితో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వివరించారు.

ఏడు కాలనీల సభ్యులను కూడా కమిషనర్‌తో మాట్లాడించడం వారి సమస్యలు వారే కమిషనర్‌కు తెలియజేసే విధంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషి చేసారు. జిహెచ్‌ఎంసి

మల్కాజిగిరి , అల్వాల్ సర్కిల్ బల్దియా అధికారులు కనీస ప్రోటోకాల్ పాటించడం లేదని అదే విధంగా పలు అభివృద్ధి అంశాలపై జిహెచ్‌ఎంసి కమిషనర్‌తో ఎమ్మెల్యే చర్చించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల అంజయ్య, బద్దం పరశురామ్ రెడ్డి,కరంచంద్, జీ.కే హనుమంత రావు, డోలి రమేష్, ఉపేందర్ రెడ్డి, అనిల్ కిషోర్, రాము యాదవ్ వెంకటేశ్ యాదవ్, సందీప్ రెడ్డి, ఏడు కాలనీల సభ్యులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే మెగా రెడ్డికి పుష్పగుచ్చం అందజేస్తున్న మార్కెటింగ్ శాఖ అధికారి సర్వన్ సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణం చేస్తున్న గౌని ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### పంట పండించే రైతులందరికీ రైతు భరోసా

### పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సహాయ సహకారాలు అందిస్తా

### వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి

**పెబ్బేర్, సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం):** రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి పెద్దపీట వేస్తున్నారని వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యులు తుడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి నూతనంగా నియమితులైన సందర్భంగా ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ...

పెబ్బేరు మార్కెట్ యార్డుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానన్నారు. మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి తన శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ యార్డు అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను రాష్ట్రంలో అమలు చేయడం జరుగుతుందని, మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500కే సిలిండర్, రూ.18,000 కోట్లతో వ్యవసాయ రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. పంట పండించే రైతులందరికీ రైతు భరోసా ఇచ్చేందుకు కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెబ్బేరు సంత ఆసియాలోనే అతిపెద్దది అని, దీనికి ఉన్న 30.20 ఎకరాల స్థలాన్ని ఎవరూ కబ్జా చేయకుండా ఫెన్సింగ్ చేయిస్తానని హామీ ఇచ్చారు.

అంతకు ముందు జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి స్వరన్ సింగ్ నూతన పాలకవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్‌పర్సన్‌గా గౌని ప్రమోధిని పాండేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఏ విజయవర్ధన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. కమిటీ సభ్యులుగా ఎరపగ ఆంజనేయులు, బత్తుల కవిత కోటేశ్వర్ రెడ్డి,

ఎరసాని రామన్ గౌడ్ ,

సయ్యద్ షాహీన్ బేగం,

పెద్దింటి రామకోటి ,

బి కృష్ణయ్య , బుచ్చన్న, ఈ. నరసింహా నాయుడు,

మధుగాని శంకర్, కాట్రావత్ వెంకటేష్ నాయక్ ,

మోతే రాముడు , ఆర్. చంద్రకళ ప్రహ్లాద్,

ఏటుకూరి బుచ్చయ్య,

చైర్మన్ పీఏసీఎస్, శ్రీరంగాపురం జగన్నాథ నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో

వనపర్తి మార్కెట్ యార్డు చైర్ పర్సన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ, మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, పాలక వర్గ సభ్యులు, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## విద్య రంగ సమస్యలు పరిష్కారానికై విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయండి

### - కొత్తకోట మండల ఎస్ఎఫ్ఐ కార్యదర్శి మొగిలి

**కొత్తకోట, సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం):** ఈనెల 27 తేదీన చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర జరిగే విద్యార్థి మహాధర్నను జయప్రదం చేయాలని కొత్తకోట మండల ఎస్ఎఫ్ ఐ కార్యదర్శి మొగిలి కోరారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ కొత్తకోట మండల కమిటీ ఆధ్వర్యంలో నివేదిత డిగ్రీ కళాశాలలో హలో విద్యార్థి చలో హైదరాబాద్ పోస్టర్లను ఆయన విడుదల చేశారు.

ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం ఆది ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు..

ఎస్ఎఫ్ఐ కొత్తకోట మండల కార్యదర్శి మొగిలి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థినిలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం జయప్రదం చేయాలన్నారు.

పెండింగ్‌లో ఉన్న 8.245 కోట్ల రూపాయల స్కాలర్షిప్ , ఫీజు రీమిక్స్‌మెంట్ తక్షణ విడుదల చేయాలన్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా మిస్నోటిక్స్ చార్జీలు పెంచాలి . సక్రమంగా ప్రతినెల డైట్ బిల్లులు చెల్లించాలన్నారు.అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలి వసతిగృహాల విలీనం మూసివేతను ఆపాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలో మోసవేతను ఆపాలి శిధిలావస్థలకు చేరిన పాఠశాలను మరమ్మతులు చేయాలి పాఠశాలల అభివృద్ధికి కాంటిన్జేన్సీ నిధులు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి రెగ్యులర్ ఎంఈఓ డిఈఓ డిప్యూటీ డిఇఓ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఎస్సీ.ఎస్టీ.బీసీ. మైనార్టీ గురుకులాల్లో సమస్యలు పరిష్కరించాలి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పాఠశాలలో మధ్యన భోజన పథకానికి నిధులు పెంచాలి. పెండింగ్ బిల్లులు చెల్లించాలి.




విద్యార్థుల సమస్యలపై తలపెట్టిన చలో హైదరాబాద్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలన్నారు. డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు. యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులు పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజు నియంత్రణను చట్టం చేయాలన్నారు.

యూనివర్సిటీలకు రెగ్యులర్ వైస్ ఛాన్సలర్లను నియమించాలి యూనివర్సిటీలో స్వయంప్రతిపత్తిని కాపాడాలన్నారు. పరిశోధక విద్యార్థులకు ఫెలోషిప్ ఇవ్వాలి యూనివర్సిటీలలో విద్యార్థుల మిస్ బకాయిలను ప్రభుత్వమే భరించాలన్నారు. రాష్ట్రంలో నూతన విద్య విధానాన్ని 2020 అమలను ఆపాలి ఇంటర్మీడియట్ రద్దు ఆలోచనను విరమించు కోవాలన్నారు.

మన ఊరు మన బడి పథకంలో సెలెక్ట్ అయిన ప్రభుత్వ పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాలలో చేర్చి నిధులు కేటాయించాలి అసంపూర్తిగా మిగిలి పోయిన పనులను పూర్తి చేయాలి...

అదేవిధంగా ఈ డిమాండ్స్ నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన విద్యార్థి నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి విద్యారంగంలో వచ్చే సమస్యల గురించి చర్చించి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో

ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాజ వర్ధన్, విద్యార్థి విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్ GENERAL NEWS

బుధవారం 25, సెప్టెంబర్ 2024

నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక






# నేడు కొత్తకోటకు రానున్న మంత్రులు



**రాష్ట్ర మంత్రులు విచ్చేస్తున్న సందర్భంగా ముందస్తు ఏర్పాట్లు పర్యవేక్షించిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్**

**కొత్తకోట, సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం):** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా లో బుధవారం కొత్తకోట మండల కేంద్రంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొననున్నారు. కొత్తకోట మండలం శంకర్ సముద్రం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించి కనాయపల్లి శంకర్ సముద్రం పర్యటించేందుకు మంత్రులు జిల్లా ఇన్చార్జ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా , ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , టూరిజం అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విచ్చేస్తున్న సందర్భంగా అధికారులతో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. మంత్రులు రాక సందర్భంగా ఎలిప్యాడ్, నీటిపారుదల ట్యాంకుల వివరాలను అధికారులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు.

# రైతు సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- కూకట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి.**

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 24 (నమస్తే ఉదయం):** నూతనంగా నియమితులైన కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి మంగళవారం పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ



రైతుల శ్రేయస్సు కొరకు కృషి చేస్తుందన్నారు.
రైతుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని తెలిపారు. కమిటీ సభ్యులతో చర్చించి రైతు దళారీ వ్యవస్థలో తగు మార్పులు చేసి రైతుల అభ్యున్నతికి కృషి చేస్తానని పేర్కొన్నారు.
కాంగ్రెస్ పార్టీ తనను గుర్తించి ఇచ్చిన కూకట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు, పార్టీ కిఎల్లవేళలా రుణపడి ఉంటానని, అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి,పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రెండు అంగన్వాడీ కేంద్రాలలో చదువుకుంటున్న పిల్లలకు రెండు బీరువాలు ఆట వస్తువులు

**బీఆర్ఎస్ విలేజ్ అధ్యక్షులు రామ్ చందర్ ముదిరాజ్ సొంత నిధులతో ఆర్థిక సాయం**

**మొయినాబాద్ సెప్టెంబర్ 24 (నమస్తే ఉదయం):** మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో రెండు అంగన్వాడీ కేంద్రాలలో చదువుకుంటున్న పిల్లలకు బీఆర్ఎస్ విలేజ్ అధ్యక్షులు రామ్ చందర్ ముదిరాజ్ ఆయన సొంత నిధులతో రెండు




బీరువాలు ఆడుకోడానికి ఆట వస్తువులు పుస్తకాలు పెట్టుకోవడానికి రెండు బీరువాలు అందించారు చిలుకూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ విలేజ్ అధ్యక్షులు సదువు రామ్ చందర్ ముదిరాజ్ రెండు అంగన్వాడీ కేంద్రాల పిల్లలు ఆడుకోడానికి ఆట వస్తువులుతో పాటు పుస్తకాలు పెట్టుకోవడానికి రెండు బీరువాలు ఆయన సొంత నిధులతో అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... అంగన్వాడీ కేంద్రాలలో చదువుకుంటున్న పిల్లలకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు.

అవసరాలను గుర్తించి అంగన్వాడి కేంద్రాలలో సరిపడా వస్తువులు అందించినందుకు సూపర్వైజర్ శ్రీలక్ష్మి, దర్శన్, గ్రామస్తులు రామ్ చందర్ ముదిరాజ్ ను అభినందించారు.

# శబరిమలకు పాదయాత్రగా వెళ్లడం ఎంతో సాహసోపేతమైన నిర్ణయం

**చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సీఎస్ రంగరాజన్**

**మొయినాబాద్ సెప్టెంబర్,24( నమస్తే ఉదయం):** కార్తీకమాసంలో చేపట్టే అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైనదని. అన్ని దేవుళ్లను పూజించడం ఒకరకమైతే అయ్యప్పను పూజించడం మరొక ఎత్తని చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రదాన అర్చకులు సీఎస్. రంగరాజన్ స్వామి అన్నారు మండల పరిధిలోని చిలుకూరు గ్రామానికి చెందిన విజయ భార్గవరెడ్డి, కుమ్మరి శివశంకర్ అధ్వర్యంలో కేరళ రాష్ట్రంలోని ప్రముఖ క్షేత్రం శబరిమలకు వచ్చే నెల 18వ తేదిన చిలుకూరు బాలాజీ దేవాలయం నుంచి శ్రీ హనుమద్వజ శబరిమల మహా పాదయాత్రకు దాదాపు 20 మంది అయ్యప్ప స్వాములు వెళ్లనున్నారు ఇందుకు సంబందించిన వాల్ పోస్టర్‌ను చిలుకూరు బాలాజీ ప్రదాన అర్చకులు రంగరాజన్ చేతుల మీదుగా అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్తీకమాసంలో ఎంతో నియమ నిష్ఠలతో భక్తిశ్రద్ధలతో నియమాలతో చేపట్టే అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైనదన్నారు. భూలోకంలో అన్ని దేవుళ్లను పూజించడం ఒకరమైతే అయ్యప్ప స్వామిని పూజించడం మరోరకమన్నారు. 41 రోజుల పాటు దీక్ష చేసే స్వాములు



ఎంతో నిశతో ఉంటారని కార్తీకమాసంలో అయ్యప్ప మాల ధరించి సనాతన హిందూ ఐక్యతను కాపాడాల్సిన భాద్యత మనందరిపై ఉందని సూచించారు ఎంతో ప్రసిద్ధిగాంచిన చిలుకూరు బాలాజీ దేవాలయం నుంచి శబరిమలకు కాలినడకన పాదయాత్రగా వెళ్లడం ఎంతో సహెూపేతమైన నిర్ణయమన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ పంతులు, ఉమాశంకర్రెడ్డి, కుమ్మరి రాంచందర్, మురళి, మహేందర్ యాదవ్, సహదేవ్ గౌడ్, నర్సింహ్మాగౌడ్, మహేం దర్ యాదవ్ వివిధ గ్రామాల్లో అయ్యప్ప మాల ధరించు భక్తులు తదితరులు ఉన్నారు.



క్రీడాకారుల జట్టుతో ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి,



క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

# బాలికలు అన్ని రంగాలలో రాణించారు

**ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి**

**ఎస్ జి ఎఫ్ అండర్ 14 & 17 బాలికల జిల్లా స్థాయి టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24(నమస్తే ఉదయం):** జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో నందు 68 వ ఎస్ ఎఫ్ జి అండర్ 14 &17 బాలికల జిల్లా స్థాయి వాలిబాల్ టోర్నమెంట్‌ను మంగళవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు.

ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ...

విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో నైపుణ్యం పొంది ఉండాలి క్రీడల వల్ల మనకు మానసికంగా శారీ రకంగా దృఢత్వాన్ని పెంచుతుంది. క్రీడలో వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి.

ప్రతి ఒక్కరు క్రీడలను మంచి నైపుణ్యత ను సాధించాలి మంగళవారం జరగబోయే జిల్లా స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొని క్రీడలను మంచిగా ప్రదర్శించాలని కోరారు.

జిల్లా స్థాయిలో నుండి భవిష్యత్తులో రాష్ట్రస్థాయి టోర్నమెంట్ లో కూడా గద్వాల చెందిన బాలికలు మంచిగా తమ క్రీడా నైపుణ్యాతను ప్రదర్శించి గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు వచ్చే విధంగా కృషి చేయాలి భవిష్యత్తులో మంచి క్రీడాకారిగా ఎదగాలని కోరారు.

ప్రతి ఒక క్రీడాకారులు గెలుపు ఓటమి సమానంగా



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

స్వీకరించాలి. ఓటమి విజయానికి నాందిని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మురళి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ సర్పంచ్ మాజీద్, మాజీ ఎంపీటీసీ ఆనంద్ గౌడు నాయకులు గోవిందు,ఆలూరు రామయ్య శెట్టి, కురుమన్న, ధర్మ నాయుడు, పవన్ యాదవ్, వీరేష్, గాంధీ, మహేష్, క్రీడా కారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# దేశంలోని ఆరు ప్రాంతాలకు కొత్తగా డైరెక్ట్ ఫ్లైట్స్‌ను ప్రకటించిన ఆర్ జీఐఏ సీఈవో ప్రదీప్ మణికర్

**అయోధ్య, ఆగ్రా అగర్తల, జమ్మూ, కాన్పూర్, ప్రయాగ్రాజ్ పట్టణాలకు హైదరాబాద్ నుండి నేరుగా విమాన సర్వీసులు**

**శంషాబాద్,సెప్టెంబర్ 24( నమస్తే ఉదయం):** హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి దేశంలోని ఆరు నగరాలకు ఇండిగో విమాన సేవలను ప్రారంభించనున్నట్లు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సీఈవో ప్రదీప్ పణికర్ ప్రకటించారు . దేశీయ విమాన కనెక్టివిటీని పెంచి విభిన్న సాంస్కృతిక గమ్యస్థానాలను అన్వేషించే ప్రయాణికులకు హైదరాబాద్‌ను కేంద్రంగా మార్చడానికి ఇది ఉపయోగ పడుతుందని ఆయన అన్నారు. అగర్తలాకు వారానికి నాలుగు సార్లు విమానాలు నడపనున్నారు. అదేవిధంగా సెప్టెంబర్ 24 నుంచి జమ్మూకు వారానికి మూడు సార్లు విమానాలు నడుస్తాయని ప్రకటించారు.

: సెప్టెంబర్ 28 నుంచి ఆగ్రాకు వారానికి మూడు సార్లు విమానాలు నడుస్తాయి.

: కాన్పూర్ కు సెప్టెంబర్ 27 నుండి వారానికి నాలుగు సార్లు అనుసంధానించబడుతుంది.

సెప్టెంబర్ 27 నుంచి అయోధ్యకు వారానికి నాలుగు సార్లు విమాన సర్వీసులు నడుస్తాయి.

ప్రయాగ్ రాజ్ కు వారానికి మూడుసార్లు సెప్టెంబర్ 28 నుంచి విమాన సర్వీసులు ప్రారంభమవుతాయి.

కొత్త నెట్ వర్క్ గురించి జిహెచ్ ఐఎఎల్ సిఇఒ ప్రదీప్ పణికర్ మాట్లాడుతూ, "ప్రయాణీకులకు ప్రయాణ ఎంపికలను మెరుగుపరిచే కొత్త దేశీయ మార్గాలను ప్రవేశపెట్టడానికి మేము సంతోషిస్తున్నామని తెలిపారు. కనెక్టివిటీని మెరుగుపరచడానిక హైదరాబాద్ కు అక్కడి నుండి అంతరాయం లేని ప్రయాణాన్ని సులభతరం చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.


**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733